# లోకాభిరామాయణం

—— మండి జగన్నాథం ——

శ్రీశ్యామ ప్రసాద్ ముఖర్జీ పార్లమెంటులో గావించిన ప్రకటనకు సమాధానంగా సర్దార్ పటేల్ కలకత్తా రేడియో ప్రసంగంలో, ముఖర్జీ సూచించిన అంశములన్నిటికీ జవాబుచెప్పినారు. ముఖర్జీ, నియోగీ గారలు రాజీనామాలనిచ్చి చేసిన విశేషమైన ప్రజాసేవ ఎట్టిదో బోధపడడంలేదు. నెహ్రూ - లియాకత్ అలీ ఒడంబడికను అమలు పరచుటకు తాము సిద్ధంగానే వున్నామని, అందుకుఅవిధంగానే పంచరించవలెననీ, భారత్ లో ఎట్టివిధమైన పగసాధింపు అల్లరులు జరుగరాదనీ ముఖర్జీగారు తెలియజేసినారు.

అనగా క్రియలో నేమి అంతరవిధానంబికలేదు. ఈసందర్భంలో శ్రీ రాజగోపాలాచారి, శ్రీ జయప్రకాశ నారాయణగారలు గావించిన ప్రకటనలు శ్రద్ధతో గమనించదగినవి. త్రికరణశుద్ధిగా ఆ ఒడంబడికను మనంఅమలుజరుపడానికి పాటుపడవలెను.

ఆ ప్రయత్నం సఫలంకావాలని మనకోర్కె. అవుతుందని మనవిశ్వాసం. కాని మనకంట్రోలు మించిన పరిస్థితులవల్ల అట్టిసాఫల్యం చేకూరకపోతే మనకుపూర్వాభ్యాన్ని ఎదటిపక్షం గ్రహించలేకపోతే - అనాడు ఏదారిన మనం వెళ్ళవలెనో ఆదారిన పోవడానికి అందరూ సిద్ధమవుతారు. ఈనాడు లేక ఆనాడు ఎందుకైనా అందరు ఒకత్రాటిమీద నడువవలసినవారమే. ఇంతలోగా ఈరాజీనామాలెందుకు? ఈఎడబాటుదేనికి?

సంపూర్ణంగా నెహ్రూ వైఖరినీ, వాదములనూ దేశం హర్షించడం అసాధ్యం. ప్రథమంనుంచీ మైనారిటీల రక్షణ విషయంలో నెహ్రూ ప్రభుత్వం అవలంభించిన పంథాయే అక్షరాలా కరెక్టు అని ఎవరూ అనలేరు, అనడమూలేదు. కాని ఈ పర్యాయం ప్రజాస్వామికాన్ని పాకిస్తాన్ అంగీకరించినది. 'మన జీవితకాలములో ఉభయదేశాల మైత్రిని సాధించుదాం అని కృతనిశ్చయుడనై వచ్చాను' అని పలికిన పాకిస్తాన్ ప్రధానమంత్రి నుడువు పాకిస్తాన్ (ఉద్యమ)చరిత్రలో అశ్రుతపూర్వమై వుండగా, నెహ్రూ, పటేల్లు ఈపర్యాయం పాకిస్తాన్ ఆచరణయందు విశ్వాసం వుంచుటలో ఆశ్చర్యం లేదని మా అభిప్రాయం.

మైత్రిని సాధించుటకు ఇది ఆఖరు ప్రయత్నమా? అని ముఖర్జీ ప్రశ్నించినాడు. ఈ ప్రశ్నకు అధికారయుతంగా జవాబు వచ్చినా, రాకున్నా, ఇది కడపటి సారి అనడంలో సంశయంలేదు.

★

చెన్నరాజధానికి 800 మంది శాసనసభ్యులు చాలరు; 375 మంది కావలెనని వాదించి, అసంఖ్యను పొంది, రాష్ట్రం సంతుష్టమైనది. అధికస్య అధికంఫలం అని ఈ సంఖ్యావాదుల అభిప్రాయం కాబోలు!

సన్నదుగుతే శాసన నిర్మాణానికి అర్హులైనవారే శాసనసభలోవుండవలెను. వారి సంఖ్య (పబ్లిక్ సర్వీసుకు అందుబాటులో వుంటే అట్టివారిసంఖ్య) సహజంగా స్వల్పంగానే వుంటుంది. ప్రస్తుతం M L A అనే విగ్రహమునకు ఇచ్చేదానికంటె కొంచెమెక్కువగా అట్టి ప్రయోజకునికి జీవన సదుపాయం, ప్రయాణ సౌకర్యం, గృహవసతి కల్పిస్తే, నా కష్టంతరంలేదు.

స్థానికంగా ఫిర్కాలవారీగా జనాభా ప్రకారం ఎన్నికయిన ప్రతినిధులను ఆయామండల, ఉప - మండల సభలుగా ఏర్పాటుచేసి, శాసనాలన్నిటిని చర్చించి, చర్చలవివరాలను పైకి తెలియజేసే విధానం వుంటే బాగుంటుంది. పైబల ప్రతినిధులు శాసనాలు నెమ్మదిగా చర్చించగలరు. విమర్శకు యోగ్యులయినవారు శాసనములను చేయగలరు.

ఇప్పటి ప్రతినిధ్య విధానంలో వృధాఖర్చు చాలావున్నది. నైతరగతి రైలుపెట్టెలన్నీ M L A లే చాలవు. చెన్నపట్నంలో కిటకిట కాస్తే. అక్కడ వీరివసతికి విపరీతమైన ఖర్చుచేయవలెను.

క్రిందనుంచి పైవరకు ప్రతినిధులు గాగల వారికి కొన్ని పరీక్షలుండవలెను. ఆయాస్థాయిననుసరించి ప్రతినిధులు తెలుసుకొని వుండవలసిన లోకజ్ఞానవృత్తాంతంలో ఈ పరీక్షలుండవలెను.

బజారులోకూడా ఒక పద్ధతివున్నది. ఈరోజుల్లో ఇష్టంవచ్చినచోట అంగడి పెట్టడానికి లేదు. మార్కెట్ నిర్మాణం ఒక శాస్త్రం, ఒక కళ. బజారుకే ఇంత కట్టుదిట్టమైన వ్యవహారంవుంటే ప్రజారాజ్యానికి ఎంతటి పకడ్బంద్ విధానం కావలెనో ఊహించండి.

ప్రజాస్వామికంలో నమూనాలు లేవు. అమెరికామూనా, బ్రిటిష్‌మూనా కేవలం మనకు అనుసరణీయములు కావు. అంతకంటె మంచి మూనా మనమే లోకానికి చూపగలం.

★

భీమారావ్ అంబేద్కర్ బాబు ప్రతిపాదించే ప్రజల ప్రతినిధుల బిల్లు చర్చించేటప్పుడు, సులభంగా ప్రజలు వోటుచేయగలిగే పద్ధతినీ, పైసా కలవారు లేనివారిని అలక్రించుడు చేయగల నేర్పులను తప్పించే పద్ధతినీ, పేదవారు (యోగ్యతకలవారు) సునాయాసంగా పోటీచేయగల వీలుండే పద్ధతినీ గమనంలో వుంచుకొని పార్లమెంటు సభ్యులు చర్చించగలరని ఆశించెదము.

★

కాశ్మీర్‌లో మధ్యవర్తిగా నియామకమైన ఆస్ట్రేలియా వాసి, న్యాయశాస్త్ర విశారదుడు సర్ ఓవన్ డిక్సన్ పెద్దమనిషి అని అంటున్నారు మునుపటి కొందరి ఐ. సి. ఎ. వలె గాక, ఈయన నిజంగా పెద్దమనిషిగానే ప్రవర్తిస్తాడని మనం ఆశించవలెను. ఇతరుల విషయమై ఎంతో కాలాంతరం నడిచిన తర్వాత, ఈడిక్సన్ నియామకం విషయమై విశేషం వివాదం లేకుండానే ఉభయపక్షాలకూ అంగీకారమైనది.

మన అదృష్టరేఖ, ఈయన సౌభాగ్యం డిక్సన్ అధికారాంతమునందు చూడవలెను.

కాశ్మీర్‌విషయమై ఉభయ పక్షాలు తమ నడవడిలో చూపే సహనం, నెహ్రూ - లియాకత్ అలీ ఒడంబడికకు వన్నె పెట్టగలదు.



గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

యోగ రత్నాకరము
ఆయురారోగ్యములగోరువారందరు చదువదగినది.
ప్రథమ—ద్వితీయ సంపుటములు రు 13 లు/-
ఖర్చులు ప్రత్యేకము.
డాక్టర్ ఏటూరు శ్రీనివాసాచార్యులు,
వండువారివీధి—నెల్లూరు.

LATEST DESIGNS
IN
BOMBAY PRINTED SARIES,
Argandi Print Saries
Linen Shirtings
BUSH COATINGS
SHIRTINGS
Fabrics
etc etc etc
★
BHARATHI MART Ltd.
MADRAS :: NELLORE.

పెండ్లికి - పేరంటానికి


పట్టువస్త్రాలన్నీ మావద్దే వున్నవి

గ్యారంటీ  రిపేరు.
మీ చేతి గడియారం, గోడ గడియారం యేదిగాని ఎందువల్ల గంటు చూపకున్నా చెప్పిన టైంకు సక్రమంగా రిపేరు చేసి యివ్వబడును. చార్జీలు బహు తక్కువ.
ఫ్రెండ్సు & కో
ట్రంకురోడ్డు (ఎలిగెంటు స్టోర్సు దగ్గరిమీద) నెల్లూరు.

వసంతలాడ్జి * మండపాలవీధి - నెల్లూరు
మిలిటరీ భోజనశాల
రుచికరమైన వంట - పందుకొనుటకు మంచివసతి - అన్ని ప్రత్యేకాలతో క్రొత్తగా ప్రారంభించాము. ఒక్కసారి విచ్చేయుండి.
కోడిపలావు ప్రతి ఆదివారం తయారు చేయబడును.
— చంద్రారెడ్డి.

